


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | మంగళవారం | డిసెంబర్ 05,2023 | www.navatelangana.com

ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ఆశలు

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నల్లమల్లవాసి
- సీఎం పీఠంపై రేవంత్ రెడ్డి... ?
- గ్రామం నుంచి ఢిల్లీ పార్లమెంట్ వరకు ప్రయాణం

ఒకప్పటి జర్నలిస్టు గా పనిచేశాడు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఢిల్లీ పార్లమెంట్ వరకు ఎదిగిన అనుముల రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతమైన వంగూరు మండలం కొండారెడ్డి పల్లి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి చెందుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు వనపర్తిలో చదువుకున్నారు.కొడంగల్లో ఎమ్మెల్యేగా, మాడుగుల్లో జడ్పీటీసీగా బాధ్యతలు నిర్వహించారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

4లో...

రైతుబంధు రైతు రుణమాఫీ తక్షణమే చేయాలి

- బారాస కంటే మంచి ప్రణాళిక ఉంటే ప్రజలకు చూపించాలి
- ఆచరణకు సాధ్యం కానీ పథకాలు పెట్టారు
- నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు యాసంగిలో పండించేటటువంటి పంటకు రైతుబంధును వారంలోగా వేయాలని వ్యవసాయం అంటేనే ఎప్పుడు చేయాల్సిన పని అప్పుడే చేసుకోవాల్సి ఉంటుంది కాబట్టి రైతులకు తక్షణమే రైతుబంధు ను 75 లక్షల రైతుల కు వేయాలని అన్నారు బిఆర్ఎస్ హయాంలో 90 శాతం మంది రైతులకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని 10శాతం మిగిలిపోయిన రైతులకు రైతు రుణమాఫీ తక్షణమే చేసి మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ పథకాలు ప్రవేశపెట్టారని బారాసా కంటే మంచి ప్రణాళిక ఉంటే ముందు చూపి వాటిని కార్యచరణలో చూపించాలని వారన్నారు వీరి ఇచ్చినటువంటి హామీలను చూస్తే ప్రజలకు జరగరాని నష్టం ప్రజలకు కలుగుతుందని బాధనాలో వేధిస్తుందని ఆయన అన్నారు వ్యక్తిగత కక్షలతో ఉన్నవారు ఎన్నటికీ విజయం సాధించలేరని పార్టీలో నాతో ఉంటూ దురుద్దేశంతో నన్ను బలహీనపరచడానికి పార్టీ నుండి బయటికి వచ్చి నాపై తప్పుడు మాటలు మాట్లాడడం



జరిగిందని వాటన్నిటిని నేను పెడచెవిన పెడతానని ఆయన అన్నారు ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు అవి నెరవేర్చేటప్పుడు వాటిని ప్రజలు గ్రహిస్తారని ఆ పార్టీ నాయకుడు కూడా ఏ విధంగా తెస్తారు ప్రజల నుండి ఏ విధంగా స్పందన వస్తుందో నాయకులకు కూడా తెలుస్తుందని కాంగ్రెస్ నిజ స్వరూపం నాలుగైదు నెలలు ప్రజలు తెలుసుకుంటారని ఆయన అన్నారు. నేను ఓడిన దానికి ఏమీ బాధపడటం లేదని గెలుపోటములు సహజమని, 14 ఏళ్లుగా విపక్షంలోనే ఉన్నానని 9 సంవత్సరాలు పదవిలో పనిచేశానని తెలిపారు.గతంలో నేను ఓడిపోయినప్పుడు ఆ బాధ ఎలా ఉంటుందో నాకు ముందే తెలుసు కాబట్టి నేను ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును శిరసా వహిస్తున్నారని ఆయన అన్నారు నేను చేసినటువంటి అభివృద్ధి ఎవరు కూడా చరపరానటువంటిదని నా అభివృద్ధి చూస్తే కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయాలు మెడికల్ కాలేజ్ రోడ్ల విస్తరణ పీజీ కాలేజ్ చెరువుల పునరుద్ధరణ వంటి ఎన్నో పనులను కేసీఆర్ చలువతో పనులను పూర్తి చేశారని ఆయన అన్నారు. నన్ను తీవ్రంగా తలచి వేసిన విషయం ఏమిటంటే కామారెడ్డిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఫలితం నాకు బాధ కలిగిస్తుందని రాష్ట్ర సాధనలో లేనటువంటి వ్యక్తులు కేసీఆర్ను ఓడించాలని ఉన్న కసి వాళ్లకు ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు రావాలని ఎంతో పట్టుదలతో ప్రణాళికతో ఆచరణకు సాధ్యం కానీ పనులను కేసీఆర్ పూర్తి చేసినటువంటి ఆయనపై ఇంత కసి ఎందుకు ఉందో నని ఆయన అన్నారు. నేను ఓడిపోయినందుకు ఏమి బాధపడటం లేదని ప్రజలకు ఇంకా ఇటువంటి పనులు కావాలో నేను చేసినటువంటి పొరపాట్లు ఏమిటో అందరితో కలిసి తెలుసుకుంటానని సమన్వయంతో ముఖ్య సమావేశం చేసుకుని బాగా పనిచేసే వారిని తీసుకొని పనిచేయడం జరుగుతుందన్నారు. సమన్వయంతో అందరితో కలిసి ఏ విధమైనటువంటి పనులను చేయాలో తెలుసుకుంటానని తెలిపారు. తెలిపారు. ఉద్యోగులతో కూడా వారికి జరిగినటువంటి అన్యాయాన్ని తెలుసుకొని వారికి ఏ విధమైనటువంటి సహాయం ప్రభుత్వం నుండి కావాలను తెలుసుకుంటానని, ఇప్పటినుండే గ్రామాలలో రెండు మూడు రోజులకు ఒకరోజు గ్రామంలో ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,బారాస ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలందరిని గుండెల్లో పెట్టుకొని

కాపాడుకుంటా

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం
- తన గెలుపు కృషిచేసిన అందరికీ కృతజ్ఞతలు
- మనమంతా కలిసిమెలిసి గద్వాలను అభివృద్ధి చేసుకుందాం

8లో



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
మంగళవారం | డిసెంబర్ 05,2023 | www.navatelangana.com

జిల్లా రూపు రేఖలు మారేనా ..?

– నాడు జెడ్పీటీసీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి కొడంగల్ ఎమ్మెల్యే ఎనుమల రేవంత్‌రెడ్డి

బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల జెడ్పీటీసీగా పనిచేసిన రేవంత్ రెడ్డి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదగడం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు.. మహబూబ్నగర్ జిల్లాను సస్యశ్యామల ము చేస్తారా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యనమల రేవంత్ రెడ్డి నల్లమల అడవి ప్రాంతంలో పుట్టి పెరిగి అచ్చంపేటలో విద్యాభ్యాసం పొందిన రేవంత్ రెడ్డి మిడ్జిల్ మండలం జెడ్పీటీసీగా ఎన్నికై పనులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికై నేడు అసెంబ్లీ ఎన్నికలలో కొడంగల్ నుంచి భారీ మెజార్టీతో గెలుపొందారు.

సంక్షేమ పథకాలు పేదలకు అందాలి

• కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, ఎంపీ వెంకటేష్



హన్వాడ : సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆర్ గ్యారంటీలను గ్రామాల్లో ప్రతి పేదవాడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎన్ పి వెంకటేష్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన పదేళ్ల కాలంలో మహబూబ్నగర్లో అరాచక పాలన కొనసాగిందని అన్నారు ఏ చిన్న పని ప్రారంభించిన అన్న తమ్ముడు కనుసైగల్లో నడిచేదని అన్నారు ప్రస్తుతం అలాంటి పరిస్థితి పాలమూరులో లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఇది పేదల ప్రభుత్వం ఇన్నేళ్లు అరాచక పాలనలో ప్రజలు నలిగిపోయారని అన్నారు నేడు ప్రజలంతా హాయిగా సుఖసంతోషాలతో ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు పాలమూరు ఎమ్మెల్యేగా ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి గెలుపొందడం సంతోషకరమని అన్నారు మంచి మనసున్న నాయకుడు మచ్చలేని నాయకుడు అవినీతికి తావు లేకుండా పరిపాలించే శ్రీనివాస్ రెడ్డి గారిని గెలిపించడంలో ప్రతి కార్యకర్త పనిచేశాడని అన్నారు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలవాలని చూసిన ప్రజలు న్యాయం వైపు ఉన్నారని అన్నారు ఎవరినో చూసుకొని టిఆర్ఎస్ కార్యకర్తలు గతంలో రెచ్చిపోయారని నేడు వారంతా రెచ్చిపోతే ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు ప్రతి కార్యకర్తకు పేరుపేరునా శుభాభినందనాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు కారం బాల్ రెడ్డి మంతటి రాములు వెంకటయ్య రాములు పాల్గొన్నారు.

పేదల పక్షాన కాంగ్రెస్

• ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ తిరుపతి



బాలానగర్ : తెలంగాణ ఏర్పడ్డ అప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని కేవలం భూ దందాలు సరిపోయిందని జిల్లా ఓబీసీఎల్ చైర్మన్ తిరుపతి తిరుపతి అన్నారు. స్థానికంగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి గెలుపొందినందుకు సోమవారం స్థానిక మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ జడ్చర్ల గడ్డ కాంగ్రెస్ అడ్డ అని వారన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరా లలో బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏం లేదని, నేడు జనంపల్లి రెడ్డి స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రజలు ఏకాకృతతో ఎన్నుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగులు రైతులు నిరుద్యోగులు మహిళలు యువత కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడంతో వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9:30 సంవత్సరాలు అయినప్పటికీ నిరుపేదలకు రేష న్ కార్డులు కూడా అందజేయని పరిస్థితుల్లో ఉన్నారని వారు అన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే జనంపల్లి ఎమ్మెల్యే అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తారని విలేకరుల సమావేశంలో వారన్నారు. తమ సమస్యలు పరిష్కరించేందుకు మేమందరం ఉన్నామని అన్నారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట్ నాయక్, భాస్కర్ నాయక్, హనుమంతునాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య. ఉడిత్యాల యాదయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ ఆత్మ అభిమానం కోసం కాంగ్రెస్ వైపు

• కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్



మహబూబ్ నగర్ : 2023 శాసనసభ ఎన్నికలలో మహబూబ్ నగర్ నియోజకవర్గ ఓటర్లు స్వేచ్ఛ ఆత్మాభిమానం కోసం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి వైపు నిలబడ్డారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం ముఖ్య నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ మంత్రిగా పనిచేసే ఏ నియోజకవర్గంలో ముఖ్యంగా ఈ పట్టణంలో భూ కబ్జాలు దౌర్జన్యాలు అరాచక పాలనను చేశారని ఆరోపించారు. ప్రజలందరూ అన్ని వర్గాలు అన్ని కులాలు అన్ని మతాలవారు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఎంతో కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగులు నిరుద్యోగుల కృషికి పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. బలవంతపు పాలన ఓడించి ప్రశాంతంగా జీవించేందుకు ఇచ్చిన ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎక్కడ తప్పదని గుర్తు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు మా ఎమ్మెల్యే ఇచ్చిన ఏడవ గ్యారంటీ ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యం మీద చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.టీఎన్జీవో మాజీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో రాష్ట్ర సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మె ఈ ఎన్నికల్లో 20 రోజులపాటు జరిగి చివరికి ప్రజాస్వామ్యం గెలిచిందని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు రాలు వసంత, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,మీడియా సెల్ కన్వీనర్ బెనహర్, సాయిబాబా,రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి

• ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో వెంకటయ్య



మహబూబ్ నగర్ : దేశ వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని నేషనల్ అలయన్స్ ఆఫ్ అగ్రికల్చర్ అలైడ్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు మట్ట గల వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఢిల్లీలో జరిగిన దళిత్ మార్చ్ టూ పార్లమెంటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీ విధానాలను మార్చుకోవాలన్నారు. రాజ్యాంగ బద్ధంగా దళితులు సాధించుకున్న ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, రిజర్వేషన్ లను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ అధికా రంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. బాధి తులకు రక్షణగా నిలవాల్సిన ప్ర భుత్వం దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతూ.. పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదని అన్నారు .ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. .ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు చేయకపోవడం వలన ఉన్నత విద్య చదివిన దళిత విద్యార్థులు ఉపాధికి దూరం అవుతున్నారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి ఉపాధి హమి పథకాన్ని ఎత్తి వేయాడానకి చేస్తున్న కుట్రలను మానుకొవాలని పట్టణాలలో ఉపాధి పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమా ండ్ చేశారు. భూ సంస్కరణలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవ సాయ వృత్తిదారుల యూనియన్ కార్యదర్శి గట్టు నరసింహులు, బృందం డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పీ. శంకర్ , రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ స్థాయి పోటీలకు మాస్టర్‌మైండ్ విద్యార్థి లోకేష్ ఎంపిక

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాల 10వ తరగతి విద్యార్థి డీ. లోకేష్ అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థి నేపాల్ రాజధాని ఖాట్మాల్లో ఈ నెల ఏడవ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరుగు అంతర్జాతీయ పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నారు. విద్యార్థి అంతర్జాతీయ పోటలకు ఎంపిక కావటం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఈ లావణ్య, డైరెక్టర్ ఈ రంగారెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని అభినందించారు.



మైలారంకు ప్రాజెక్టు వద్దు

- భయపెడుతున్న అధికారులు
- ఈ నెల 8న ప్రాజెక్టుల శంకుస్థాపన
- అడ్డుకొని తీరుతామం
- గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు,గ్రామస్తులు



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని మైలారం గ్రామంలో నీటి నిలువ రిజర్వాయర్ ప్రాజెక్టు ఏర్పాటు అవుతుందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారని.. ఈ నెల 8న ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమానికి ఐటీ మంత్రి కేటీఆర్ రాకను గ్రామస్తులు అందరితో కలిసి, అడ్డుకొని తీరుతామని గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు తెలిపారు. గ్రామ సమీపంలో ఉమామహేశ్వర రిజర్వాయర్ పేరుతో ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ప్రతిపాదనలు ఉన్నాయని గ్రామస్తులకు తెలియచెప్పాలని చెప్పకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో రిజర్వాయర్ సంగతి గ్రామస్తులకు గాని సర్పంచ్ గా తనకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణము శంకుస్థాపనలు ఇదంతా బూటకపు నాటకమని ప్రజలను కావాలనే భయభ్రాంతులకు గురి చేసేందుకేనని ఆయన అన్నారు. ఇంకా చెప్పాలంటే ఎన్నికల సమయంలో మైలారం ఒక్క గ్రామం లేకున్నా ఇతర గ్రామాలకు సాగునీరు వస్తుందని నచ్చజెప్పి ఓట్లు దండుకునేందుకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేస్తున్న ఎత్తుగడలో భాగమేనని ఆయన అన్నారు. ప్రాజెక్టు పేరుతో పైలాన్ శంకుస్థాపనకు వస్తున్న మంత్రి కేటీఆర్ మైలారం గ్రామ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని, మీ గ్రామానికి నష్టం జరగకుండా చూస్తానని కచ్చితంగా హామీ ఇవ్వాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొన్న ఒక సమావేశంలో సైతం ప్రాజెక్టు నిర్మించరాదని ఈ గ్రామ ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యేతో గ్రామస్తులు మొరపెట్టుకున్న సంగతి కూడా ఎమ్మెల్యే గమనించాలని గుర్తు చేశారు. మైలారం గ్రామస్తుల భయాలను తొలగించాలని మంత్రి కేటీఆర్ దృష్టికి గ్రామస్తులము తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ కు ప్రత్యేక గుర్తింపు

- ప్రజా సమస్యలకు పత్రికలు ప్రాధాన్యత ఇవ్వాలి.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. దేశ్యానాయక్ .



నవ తెలంగాణ - అచ్చంపేట

ప్రజల సమస్యలు ప్రచురించడానికి పత్రికలు ప్రాధాన్యత ఇవ్వాలని అందులో నవతెలంగాణ కు ప్రత్యేక గుర్తింపు ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యా నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నాగర్ కర్నూల్ కల్వకుర్తి డివిజన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన పాల్గొని నేటి సమాజంలో పత్రికలు పాత్ర అంశంపై మాట్లాడారు. ఏదైనా ఒక ప్రాంతంలో సుదీర్ఘంగా ఉన్న ప్రజా సమస్యలను పత్రికల్లో ప్రచురించి ప్రభుత్వం సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నవతెలంగాణ మేనేజర్ వాసు, ఉమ్మడి జిల్లా ప్రతినిధి పరిపూర్ణ, డివిజన్ ఇంచార్జ్ లక్పతి నాయక్, స్థానిక రిపోర్టర్లు కాలురి శ్రీను, కేఎల్ నారాయణరావు, శ్రీశైలం ,లక్ష్మణ్, రమేష్ ,ప్రసాద్, పరమేశ్వర్, తదితరులు ఉన్నారు.

యువత స్వయం ఉపాధితో ఉన్నత స్థాయికి ఎదగాలి

- నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్




బిజినేపల్లి : యువత స్వయం ఉపాధితో ఉన్నత స్థాయికి ఎదగాలని నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డెర బస్తీ యువకులు పోలీసు స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన హోటల్‌ను ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభ ఆధారంగా స్వయం ఉపాధితో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వమైన చదువుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పన చేయలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించలేకపోయామని నిరాశ చెందకుండా తమలో ఉన్న సృజనాత్మకత అనుగుణంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకొని ఆయా రంగాల్లో రాణించాలని ఆయన కోరారు.అనంతరం హోటల్‌ను ప్రారంభించిన యువకులను ఆయన అభినందించారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్ రెడ్డి, గంగనమోని రాములు, ఇండ్ల శ్రీను, ఊర్కొండ రఘుబాబు, అనిల్ గౌడ్, సలీం, నరేందర్ గౌడ్, నరసింహ రెడ్డి, గంగనమోని మదు, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ఆశలు

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నల్లమల్లవాసి
- సీఎం పీఠంపై రేవంత్ రెడ్డి... ?
- గ్రామం నుంచి ఢిల్లీ పార్లమెంట్ వరకు ప్రయాణం





ఒకప్పటి జర్నలిస్టు గా పనిచేశాడు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఢిల్లీ పార్లమెంట్ వరకు ఎదిగిన అనుముల రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతమైన వంగూరు మండలం కొండారెడ్డి పల్లి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి చెందుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు వనపర్తిలో చదువుకున్నారు.కొడంగల్లో ఎమ్మెల్యేగా, మాడుగుల్లో జడ్పీటీసీగా బాధ్యతలు నిర్వహించారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యనుముల రేవంత్ రెడ్డి 8నవంబర్ 1969లో నరసింహారెడ్డి రామచంద్రమ్మ దంపతులకు జన్మించారు. ఇతను అల్మామీటర్ ఏవీ కళాశాలలో పూర్తి చేశారు. చిన్నతనంలోనే ఓ దినపత్రికలో ప్రారంభించిన రేవంత్ రెడ్డి తన మేనకోడలు గీతను పెళ్లి చేసుకున్నారు. ఆయనకు ఒక కుమార్తె ఉంది. 2006లో మిడ్జిల్ నుంచి పలు పార్టీలు ఏకగ్రీవంగా జడ్పీటీసీగా ఎన్నుకున్నారు. 2007లో తిరిగి అన్ని పార్టీల సహకారంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తరువాత మాజీ మంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు టీడీపీలో చేరారు. రాజకీయ చతురతను చూసి చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డిని 2009లో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయించారు. 46.46 శాతం ఓట్లతో సమీప కాంగ్రెస్ అభ్యర్థి గుర్నాథ్ రెడ్డి పై గెలుపొందారు. 14614 ఓట్ల మెజారిటీ వచ్చింది. అదే సమయంలో టీడీపీ నుంచి అతను ఫ్లోర్ లీడర్ గా ఎంపికయ్యారు. తెలంగాణ ఉద్యమంతో పాటు మారిన రాజకీయ పరిణామాలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 అక్టోబర్ 31న కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో పట్నం నరేందర్ రెడ్డి చేతిలో రేవంత్ రెడ్డి ఓటమిపాలయ్యారు. 2018 లోనే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఆ తరువాత 2019 సార్వత్రిక ఎన్నికలలో దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలుపొందారు. పదివేల 919 ఓట్ల తేడాతో మర్రి శశిధర్ రెడ్డి పై విజయం సాధించారు. తాజాగా కొడంగల్ కామారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి కొడంగల్ నుంచి విజయం సాధించారు.

చిన్నప్పటినుండే రాజకీయాలపై ఆసక్తి కలిగిన రేవంత్ రెడ్డి అనేక అంశాలల్లో పట్టున్నది. ముఖ్యంగా తను ఏది తెలిస్తే అందులో రాణించాలని తలంచేవాడు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే సమీప ప్రతినిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతానని ఆయన ఆనాడే చెప్పాడంటే అతని పట్టుదల ఏ విధంగా ఉందో తెలుసుకోవచ్చు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని వంటి చేత నిలబెట్టిన రేవంత్ రెడ్డికి మంచి ప్రజా ఆదరణ ఉంది. ఈనెల 30 న జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో 66 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రేవంత్ రెడ్డికి లభించింది. మల్లు భట్టి విక్రమార్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ కుమార్ రెడ్డిలు ఉన్నప్పటికీ అధిష్టానం దగ్గర రేవంత్ రెడ్డికి ఉన్న మంచి పేరు వల్ల సీఎం అవకాశం లభించింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నల్లమల్లవాసి సీఎం కావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల కోసం పనిచేస్తాం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం



నవతెలంగాణ-వనపర్తి

ఓడిపోయినా ప్రజల కోసం పనిచేస్తామని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలో మనసు పెట్టి చేసిన అభివృద్ధి 100 ఏండ్ల భవిష్యత్తు కు సంబందించిన పని అని, అది ప్రజల కండ్ల ముందు ఉన్నదని ఆయన చెప్పారు. సుమారు సంవత్సర కాలం నుండి పార్టీలో ఉండి అబద్దాలను నిజాలుగా ప్రచారం చేశారన్నారు.ఒక్కగంట కరంటు ఆగినా వెంటాడుతామని, వేటాడుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతుబంధు ఇవ్వాలన్నారు. వ్యవసాయం ఆగదన్నారు. గెలిచినప్పుడు ఎగరలేదని, ఓడినప్పుడు బాధపడనన్నారు. తన ఓటమి తనను బాధపెట్టలేదని, తాను ఎట్టి పరిస్థితుల్లో కుంగిపోనన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోవడం బాగా కలచివేసిందన్నారు. అలా జరిగి ఉండాల్సిది కాదన్నారు. రాష్ట్ర సాధనలో ఎలాంటి పాత్ర లేనివారు 10 ఏండ్ల తరువాత ఒక మంచి నాయకుడిని ఓడించాలన్న కసి కనిపించిందన్నారు. ప్రధాన మంత్రి గా పోటీ చేసిన ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ఎందరో సిఎం అభ్యర్థులు కూడా ఓడిపోయారన్నారు. ఓడిపోయామని ఎక్కడికి వెళ్లనన్నారు. ఇక్కడే ఉంటానని, గ్రామాల్లో తిరుగుతానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరేస్తామన్నారు. రేపు వాళ్ల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చినప్పుడు అందులో ఉండే కష్ట నష్టాలు తెలుస్తాయన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను కాంగ్రెస్ వాళ్ల ఇవ్వడం జరిగింది, కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోస పోయాము అనే విషయం తెలుసుకోవడానికి ఎక్కువ సమయం పట్టదన్నారు. నాలుగు ఐదు నెలలో ప్రజలకు నిజం తెలుస్తుందన్నారు. ప్రజలకు అర్థం అయ్యే వరకు జరిగే నష్టం మొత్తం జరిగిపోతుందన్నారు. ప్రజలకు ఏం చేస్తారని చెప్పకుండా, వ్యక్తిగత కక్షలతో ఉన్నవారు విజయాలను సాధించలేరన్నారు. 100 ఏండ్ల తరువాత పారుతున్న కాల్వలు, పండుతున్న పంట పొలాలు, కనిపిస్తున్న విద్యాసంస్థలు, ఏదుల రిజర్వాయర్, మార్కెట్ యార్డు మమ్మల్ని గుర్తు చేస్తాయన్నారు. తనని మరిపించడం ఎవరి తరం కాదన్నారు. నాలుగు ఐదు సార్లు ఉన్నవాళ్లు కూడా చేయలేని పనిని చేశానన్నారు. గుడ్డిగా వ్యతిరేకించడం తమకు తెలియదని, హుందాగా రాజకీయాలు చేశామని, చేస్తామన్నారు. ఓడడానికి గల కారణాలను, ఎన్నికల ఫలితాలను సమీక్షించుకుంటామన్నారు. ప్రజల కోణం తెలుసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, తన బాధ్యత మేరకు 90 శాతం రైతు రుణమాఫీ చేశామన్నారు. రైతుబంధు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే ఎన్నికలు ఉన్నాయని రైతుబంధు ఇవ్వకుండా ఆపివేశారన్నారు. యాసంగి సీజన్ ఎన్నికల కోసం ఆగదన్నారు. 75 లక్షల మంది రైతుల తరుపున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలు ఇవ్వాలన్నారు. మిగిలిన రైతు రుణమాఫీని వారం రోజుల్లో పూర్తి చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేసిన అన్ని స్థాయిల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ సభ్యులు తిరుమల మహేష్, జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా శిక్షణ తరగతుల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యల నిలయం..

- చెంచుగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల
- పదో తరగతికి అప్ గ్రేడ్ టీచర్లు లేక ఇబ్బందులు
- శిథిలావస్థ వెలుతురు లేని తరగతి గదులు
- పరిసరాల్లో లోపించిన పారిశుధ్య
- పసిపాపలతో వచ్చే పాఠాలు చెబుతున్న టీచర్లు
- భోజనంలో మెనూ పాటించడం లేదు
- పర్యవేక్షణ లేని అధికారులు







'గిరిజన గ్రామాల బాల బాలికలను చదువు వైపు దృష్టి సారించేలా చేసేందుకు ప్రభుత్వాలు అధికారులు ఎంతో నిష్టతో ప్రతిష్టాత్మకంగా ప్రయత్నిస్తున్నామని చెబుతున్నప్పటికీ... వాస్తవంలో అనుకున్న స్థాయి కన్నా తక్కువగానే ఫలితాలు కనిపిస్తున్నాయని చెప్పవచ్చు. మండలంలోని నల్లమల అటవీ సమీప గిరిజన గ్రామాల్లో స్థాపించిన గిరిజన ఆశ్రమ పాఠశాలలు పరిశీలించినట్లయితే తెలుస్తుంది. గిరిజన విద్యార్థులు, ఆశ్రమ పాఠశాలలునిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో గిరిజన గ్రామాల్లో చెంచు గిరిజనుల చదువులు కాస్త వారికి దూరమవుతున్నా.. సంబంధిత ప్రభుత్వాలు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అంటున్న గిరిజన గ్రామాలు ' నవ తెలంగాణ కథనం

నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని బాణాల, చెంచుగూడెం గ్రామాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్నాయి. చెంచుగూడెం లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలికలు, బాణాల ఆశ్రమ పాఠశాలలో బాలురు ఉన్నారు. చెంచుగూడెం లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సమస్యలు నెలకొని విద్యార్థిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం చెంచుగూడెం గిరిజన బాలికల పాఠశాల అప్ గ్రేడ్ అయిందని పదవ తరగతి క్లాసులు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత క్లాసులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు వాపోయారు. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులే తరగతులు బోధిస్తున్నారని తెలిపారు. పదో తరగతికి సంబంధించిన ఉపాధ్యాయులు ఎవరు లేరని తామే తరగతులు ఎలాగో అలా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు లింగస్వామి మాట్లాడుతూ త్వరలో టీచర్ పోస్టులు వాలంటీర్లుగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

బాలికల ఆశ్రమ పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని వెలుతురు సరిగా ఉండదని విద్యార్థులు వాపోయారు. కొత్తగా నిర్మించిన హాస్టల్లో డార్మెంటరీ రూమ్స్ వరకే పరిమితం అయ్యాయని పాత తరగతి గదులలో చదువులు కొనసాగిస్తున్నామని తెలిపారు. చీకటిగా ఉన్న సమయంలో విద్యుత్తు అంతరాయం వల్ల లైట్లు కూడా వేయకపోవడంతో బోర్డుపై రాతలు కనిపించవని విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు.

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పరిసరాలలో పారిశుధ్యం లోపించి ఉండడం కనిపించింది. చుట్టూ చెత్తాచెదారం గడ్డి పేరుకుపోయి నీరు నిల్వ ఉండడంతో దోమలు అనారోగ్యాలకు గురవుతున్నామని విద్యార్థినులు అంటున్నారు. ఉపాధ్యాయునిలు తమ పసి పిల్లలతో విధులకు వచ్చి తరగతి గదులలో పాపలతో పాపలను ఎత్తుకొని చదువులు చెబుతుండడం పట్ల పలువురు ఆశ్చర్యపోతున్నారు. ఇదేమిటని అడిగితే ప్రతిరోజు తమ పిల్లలతోనే వస్తామని పాఠాలు ఇలాగే చెప్తామని సమాధానం ఇచ్చారు. మెనూ ప్రకారం వంటలు చేయాలని మెనూ బోర్డు ఉన్నప్పటికీ మెనూపై ఈరోజు కా రోజు చేసిన వంటల వివరాలను మెనూ వివరాలను బోర్డ్ పై రాయకుండా నామమాత్రంగానే ఉంచారు. మెనూలో ఏ భోజనం పెట్టాలో కూడా మెనూ బోర్డు పై రాయకపోవడం ఏమిటని ప్రశ్నించగా రాయకున్న మెనూ ప్రకారం భోజనం పెడుతున్నామని సిబ్బంది వివరణ ఇచ్చారు. మండలంలోని మారుమూల గిరిజన చెంచుగూడెం గ్రామమైన బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించేందుకు విద్యాశాఖ అధికారులు గాని ఐటీడీఏ శాఖ అధికారులు గాని తరచూ ఎవరు రారని విద్యార్థుల సమస్యలు తెలుసుకునేవారు లేరని విద్యార్థులు వాపోయారు. సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కనీస వసతులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు.





ముగ్గురు ఎమ్మెల్యేల ఎన్నిక

- రేవంత్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ ,యశస్విని రెడ్డి





ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థులు ప్రస్తుత ఎన్నికల్లో విజయం సాధించడం గమనార్హం. విజయం సాధించిన వారిలో కాంగ్రెస్ తాజా ముఖ్యమంత్రి అభ్యర్థి అనుముల రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాస్తవ్యుడు. చిక్కుడు వంశీకృష్ణ అమ్రాబాద్ మండలానికి చెందిన వ్యక్తి. అదేవిధంగా వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన యశస్విని రెడ్డి సైతం అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన మహిళ కావడం విశేషం. ఇదే నియోజకవర్గానికి చెందిన అనుముల రేవంత్ రెడ్డి నిన్న జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం మరో విశేషం.

నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనుముల రేవంత్ రెడ్డి మొదట జర్నలిజం నుండి జీవితాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా మిడ్జిల్ నుండి జెడ్పిటిసిగా విజయం సాధించాడు. ఆ తర్వాత అన్ని రాజకీయ పార్టీల ఏకాభిప్రాయంతో ఎమ్మెల్సీగా మరోసారి పదవి చేపట్టారు. ఆ తర్వాత వివిధ రాజకీయ పరిణామాల రీత్యా చంద్రబాబు సూచన మేరకు టిడిపిలో చేరారు. టిడిపి నుండి 2009 - కాంగ్రెస్ అభ్యర్థి గుర్నాథ్ రెడ్డి పై విజయం సాధించారు. 2018లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి పట్నం నరేందర్ రెడ్డి మీద ఓడిపోయి 2023లో అదే నరేందర్ రెడ్డి పై భారీ మెజార్టీతో గెలుపొందారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్గిరి నుండి ఎంపీగా గెలిచి తన రాజకీయ చతురతను ప్రదర్శించారు. తాజాగా కొడంగల్ నుండి మరోసారి గెలిచిన రేవంత్ రెడ్డి సీఎల్పీ నేతగా ఎన్నికై ముఖ్యమంత్రి పదవి చేపట్టారు.మరో నాయకుడు చిక్కుడు వంశీకృష్ణ అమ్రాబాద్ మండలం పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి. ఇతను 2004లో టిడిపి నాయకుడు పి రాములు మీద 20665 కోట్ల తో గెలుపొందారు. 2023లో బిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు పై 49000 పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. వంగూరు మండలం దిండి చింతపల్లి గ్రామానికి చెందిన మామిడాల మాధవి తిరుపతిరెడ్డి కుమార్తె యశస్విని రెడ్డిని జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుండి బరిలో నిలిచారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించారు. పోటీ చేసిన అభ్యర్థులలో ఈమె అతి చిన్న వయసురాలు కావడం విశేషం. నల్లమల అటవీ ప్రాంతమైనప్పటికీ ఇక్కడి నుండి డాక్టర్లు లాయర్లు శాస్త్రవేత్తలు సైతం ఉన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే చెంచులు నాగరికతకు దూరంగా ఉన్నప్పటికీ ఇటీవల వీరు చదువు కుంటూ విజ్ఞానవంతులు అవు తున్నారు. మును ముందు వీరికి అన్ని వసతులు కల్పిస్తే అందరితోపాటు సమానంగా విద్యా ఉద్యోగ అవకాశాలు పొందే పరిస్థితులు ఉన్నాయి.

ఎస్పీ ప్రజావాణిలో మూడు ఫిర్యాదులు

నవతెలంగాణ - కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 03 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.





శ్రీ కంఠమహేశ్వర ఆలయానికి విరాళం

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర ఆలయానికి కొట్ర సింగిల్ విండో డైరెక్టర్ పుణ్యమూర్తి జంగయ్య రూ. 10 వేలు , బాదేపల్లి రమేష్ గౌడ్ రూ. 10 వేలు , గట్టు కుష్టయ్య రూ. 10 వేలు గట్టు మల్లయ్య రూ. 5 వేలు , వేల చొప్పున విరాళం అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ ముఖద్వారం ప్రతిష్టి చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు నాగరాజు గౌడ్ , వెంకటయ్య , అల్లాజీగౌడ్, సాయిల్ గౌడ్ , మడ్డి అంజయ్య , బలరాం గౌడ్ , వల్లయ్య గౌడ్ , కన్న గౌడ్ , రాయల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ బ్యాంక్ ఉద్యోగి మృతి



బిజినేపల్లి : మండల కేంద్రంలోని ఏపీజీవి బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ(45) అనే వ్యక్తి ఆదివారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. మంగళవారం సత్యనారాయణ మరణ వార్త తెలుసుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్, ఎం పీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ తో కలిసి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుడి భార్యకు రూ.10 వేల తక్షణ సాయం అందించారు. బ్యాంక్కు వచ్చే వివిధ గ్రామాల ప్రజలకు ఓపికతో సేవలు అందించాడని పలువురు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో గంగనమోని రాములు, నరేందర్ గౌడ్, పులి మల్లేష్, గఫూర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ద్వాదశ మహా పడిపూజ

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమ వారం మహా పడిపూజ సందర్భంగా ఉదయం 4:30 గంటలకు అయ్యప్ప స్వామికి అష్టాభిషేకం, 6:30 గంటలకు గణపతి హోమం 7:30 గంట లకు పెబ్బేరు పురవీధుల గుండా అయ్యప్ప స్వామి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి పంబ అరట్టు బీచుపల్లి క్షేత్రంలో కృష్ణా నది పుష్కర ఘాటు వద్ద అయ్య ప్ప స్వామికి కృష్ణా నది వద్ద స్నానం అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు హరి నారాయణ గురు స్వామి చేతులు మీదుగా అభిషేకాలతో మణికంఠుడికి పంబఅరట్ నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంట లకు అయ్యప్ప స్వామి సన్నిధానంలో అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 గంటల 30 గంటలకు అఖిలభారత అయ్య ప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్‌దేశ్ పాండే, గురుస్వామి కరకమలములచే మహాపడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడం సరికాదు

- మండలాధ్యక్షుడు పండిత్ రావ్, జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి



నవతెలంగాణ - వంగూరు

వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో సంబరాలు చేసుకుంటుండగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ కావడంతో కాంగ్రెస్ నాయకులపై బీఆరెస్ నాయకులు దారుణంగా దాడీ చేయడం సరైంది కాదని మండలాధ్యక్షుడు పండిత్ రావ్ , జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటమి సమాన ఒరవడి తో స్వీకరించాలి కానీ ఘర్షణలకు దిగడం సరైన పద్ధతి కాదని హెచ్చరిం చారు. అచ్చంపేటలో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ అధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా తుమ్మలపల్లి గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తుండగా గువ్వల బాలరాజు ఓడిపోయాడని జీర్ణించుకోలేని బీఆరెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై రాళ్లతో కట్టెలతో దాడి చేశారు. ఈ దాడిలో పలువురి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇలాంటి దాడులు చేయడం సరికాదని తీవ్రంగా ఖండించారు. ఘర్షణకు పాల్పడిన దుండగులపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీటీసీ రమేశ్ గౌడ్ రాజశేఖర్ రెడ్డి మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో .. ఇందిరమ్మ విగ్రహానికి పాలాభిషేకం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరా కాలనీలో ఇందిర మ్మ విగ్రహానికి ఆ కాలనీవాసులు మంగళవా రం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల అనిల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్వా తంత్ర్యంకు పోరాటం చేసిన పార్టీ అని వారి కుటుంబం ం మొత్తం దేశానికి సేవ చేశారని, వారి ప్రాణాన్ని కూడా దేశం కోసం ప్రాణాలర్పించారని ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. వీరందరూ ఒకరు చనిపోయిన తర్వాతనే మరొకరు పదవిలో ఉన్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా కుటుంబ పాలన కొనసాగిం చలేదనివారన్నారు. ఈ కార్యక్రమంలో గంధం రమేష్ రాములు గంధం రాజు బాలయ్య మహిళలు కాలనీవా సులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేత

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందెన్‌పల్లి గ్రామానికి చెందిన గొల్ల నర్సిములు హైదరాబాదు నుంచి స్వగ్రామమైన కందెన్‌పల్లి గ్రామానికి వస్తుండగా ఏప్రిల్ నెలలో యాక్సిడెంట్‌లో మృతి చెందారు. ఈయనకు టీడీపీ పార్టీ ఇన్సూరెన్స్ సభ్యత్వం కార్డు ఉన్నందున ఆయనకు కందెన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ టీడీపీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాములు యాదవ్ టీడీపీ కార్యకర్త మరణించారని నారా లోకేష్ ఏర్పాటు చేసినా కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ను మంజూరు చేయించారు. మం జూరైన చెక్కును సోమవారం స్వగ్రామమైన దామరగిద్ద మండలం కందెన్ పల్లి గ్రామంలో కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు హాజరై చెక్కును రాములు యాదవ్ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మృతి చెందిన గొల్ల నర్సిములు పిల్లలను



ఉచితంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు టీడీపీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దామరగిద్ద మండల పార్టీ అధ్యక్షులు తిమ్మారెడ్డి, కొడంగల్ ఇన్చార్జి సామల వెంకటప్రసాద్, టీడీపీ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి మొగులప్ప, వీరన్న గౌడ్, కుటుంబ సభ్యులు అంజిలప్ప, అమృత, శివకు మార్, లాలప్ప, మల్లేష్, రాజు, కేశప్ప, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధరూర్ : గద్వాల మండల పరిధిలోని అనంతపురం గ్రామానికి చెందిన డీలర్ సాయిబాబా తండ్రి బోయ రంగన్న మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరిత అనంతపురం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, రాజారెడ్డి, జలీల్, నాగరాజు,రహీం,సురేంద్ర, చిన్నఅమీన్, హనీఫ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం



పెబ్బేరు : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు ఆధ్వర్యంలో వనపర్తి నూతన ఎమ్మెల్యే మెగారెడ్డి అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తా మని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన పురపాలక మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు .కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎన్నికల ఇన్చార్జిలు శ్రీనివాసులు, లక్ష్మయ్య, పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంధం రంజిత్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, నరసింహ్మా నాయుడు, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జూపల్లి కృష్ణారావు శుభాకాంక్షలు



నవతెలంగాణ- వీపనగండ్ల : కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కాబోతున్న సందర్భంగా హైదరాబాదులో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, కొల్లాపూర్ మాజీ జెడ్పీటీసీ హనుమంతునాయక్, చిన్నంబావి గ్రామ సర్పంచ్ రంజిత్ , కొప్పు నూరు గ్రామ మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, రైతు బంధు మాజీ మండల అధ్యక్షులు తేజ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు ఘన సన్మానం



నవతెలంగాణ - వనపర్తి : తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంను టీజేఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా సోమవారం సన్మానించారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం హైదరాబాదులోని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం నివాసానికి వనపర్తి జిల్లాకు చెందిన టీజేఎస్ నాయకులు చేరుకొని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, శాలువా బొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి పార్టీ సంపూర్ణంగా మద్దతుతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడంలో టీజేఎస్ కీలక భూమిక పోషించిందని గుర్తు చేశారు. ఆ సందర్భంగా అసెంబ్లీ ఎలక్షన్లో తెలంగాణ జన సమితి మద్దతుతో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటున్న సందర్భంలో ప్రొఫెసర్ కోదండరాంకు వనపర్తి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

జోరుగా కాంగ్రెస్ సంబురాలు



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరి విజయం సాధించడంతో ఈ సందర్భంగా పీసీసీ కల్లుగీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచ కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుభ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ.సెల్ , వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు : కాంగ్రెస్ నాయకులు



వనపర్తి రూరల్ : ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మెఘా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించిన వనపర్తి నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయ కులకు కార్యకర్తలందరికీ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్య క్షుడు చీర చందర్ నాయకులు లక్కాకుల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అహంకారానికి ఆత్మగౌరానికి జరిగిన యుద్ధంలో ఆత్మగౌరవం గెలుపొందిందని, ఈ గెలు పులో పాల్పంచుకున్న కార్యకర్తలకు ప్రత్యేక వంద నాలు చెల్లిస్తున్నామన్నారు. రానున్న భవిష్యత్ కాలంలో అందరికీ అభివృద్ధి సంక్షేమం అనే నినాదం తో వనపర్తిని అభివృద్ధి పథం లో ముందు ఉంచుతామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు మమ్ములను కోతుల మూటగా ర్యాప్ డాన్సర్ లాగా పోల్చుతున్నారని మేము కోతుల మురాలమె ఒప్పుకుంటున్నామని ఆ కోతులమ్మటనే లంకను దహించిన విషయం తెలుసుకోవాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ వారు మంత్రి కారును అద్దాలను పగలగొట్టారని నీచమైన మాటలు మాట్లాడారని వారన్నటువంటి మాటలకు మేమేం పట్టించుకోవడంలేదని వారు బాధలో ఉన్నారని, మేము సరిపెట్టుకుంటున్నామని, వారిలాగా నీతిమాలిన మాటలు మేము మాట్లాడడం లేదని గతంలో మంత్రి నిరుద్యోగులు మూటలు మోసుకోమని అన్న మాటలకు లంబాడి యువకులు మంత్రి కారును అడ్డగించి దాడి చేస్తుంటే నేను కాపాడానని అన్నారు. బీఆర్ఎస్ వారు ఉద్యమంలో పాల్గొని పనిచేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఆ ఉద్యమంలో ఏమి ఆశించకుండా ఏం చేయలేదని నెల జీతం తీసుకుని చైర్మన్ పనిచే శారని పందుల గుంపులుగా ఉన్న మీకు ప్రజలు ఎందుకు ఓటు వేయలేదని ఓటుకు పదివేల ఇవ్వాలని అనుకున్న మీకు ప్రజలు ఎందుకు ఓటు వేయలేదని, మీ ప్రభుత్వంపై వారికి ఎటు వంటి నమ్మకం ఉందో మీరే నిర్ణయించుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిర్లా చందర్ మరి యు కాంగ్రెస్ పార్టీ నేత సతీష్ మరియు కౌన్సి లర్లు బ్రహ్మం , కౌన్సిలర్ వెంకటేష్ జయసుధ ,మధు గౌడ్,సుమిత్ర యాదగిరి ,విభూది నారా యణ, బండారు రాధాకృష్ణ ,లక్ష్మీ రవి యాదవ్ ,చీర్ల సత్యం సాగర్ , కో ఆప్షన్ సభ్యులు కైరున్ బేగం,మాజీ కౌన్సిలర్ చుక్కా రాజు జయనందం ఓ బి సి అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ,షఫీ ,మురళి దేవన్న ,చంద్రయ్య ,లక్ష్మి, రవి , జయనందం,తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిలను అవమానించినందుకే నిరంజన్ రెడ్డి ఓటమి

- బోయ ఉద్యమకారులు మురళి, మండ్ల దేవన్న నాయుడు



వనపర్తి : రామాయణం గ్రంథకర్త మహర్షి వాల్మీకిని అవమానించినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి ఓడిపోయారని వాల్మీకి నాయకులు ఆరోపించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ఉద్యమకారుడు బోయ మురళి, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మాటాడారు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేలా సహకరించకుండా బీఆర్ఎస్ మాయ మాటల తో మోసం చేసిందన్నారు. అందుకు మనం కాంగ్రెస్ పార్టీ వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చే అంశాన్ని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చారన్నారు. గెలిపించుకోవాలని ఎన్నికల ప్రచారం సందర్భంగా కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి 24 వేల భారీ మెజార్టీతో గెలుపొం దారని గుర్తు చేశారు.వాల్మీకి బోయిలకు కాంగ్రెస్ తరఫున మండ్ల దేవన్న నాయుడు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి ప్రమాణస్వీకారం తర్వాత వనపర్తి పాతమున్సిపాలిటీలో ఉన్న మహర్షి విగ్రహాన్ని మున్సిపాలిటీలో ఉన్న వాల్మీకి విగ్రహాన్ని పాలిటెక్నిక్ ముందర గేటు ఎదురుగా ఎమ్మెల్యే మేగారెడ్డి ఆధ్వర్యంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుంటామన్నారు. కార్యక్రమంలో రాములు మహేష్ నాయుడు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సంబురాలు



వీపనగండ్ల : కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపొందడంతో చిన్నంబావి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్లో అధికారులు, సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎన్నారై కళ్యాణ్ రావు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రిగా ఉన్నప్పుడు చిన్నంబావి మండలాన్ని నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా కొల్లాపూర్ నియోజక వర్గంలో మండలాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతయ్య, వాల్మీకి సంఘం రామకృష్ణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

- బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



మహబూబ్‌నగర్ : పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని, చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ప్రైవేట్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరు గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ నిరంతరం బీసీనని బీసీ భజన చేసే ప్రధాని నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా ధామాష ప్రకారం రిజర్వే షన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో చేపట్టబోయే దేశ జనాభా గణన లో బీసీ కుల గణన చేపట్టాలని అన్నారు. కేంద్రంలో మతిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బీసీసేన ఆధ్వర్యంలో పార్లమెంటును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బీసీసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నారా యణ, జిల్లా అధ్యక్షులు సెలేటి వెంక టేష్, రావులరామ్, చిరంజీవి పాల్గొన్నారు.

'పది' పరీక్ష ఫీజు గడువు పెంపు

- డీఈవో గోవిందరాజులు



కందనూలు : పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పెంచినట్లు నాగర్ కర్నూలు డీఈవో గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చిలో జరగబోయే పదో తరగతి రెగ్యులర్ పరీక్షకు, ఒకేషనల్ సర్టిఫికెట్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు ఈ నెల 7లోగా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. రూ.50 అపరాధ రుసుంతో 14వ తేదీ, రూ.200తో 21వ తేదీ, రూ.500తో వచ్చే సంవత్సరం జనవరి 3వ తేదీలోగా ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125 చెల్లించాలన్నారు. గత పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులైతే మూడు సబ్జెక్టుల వరకు రూ.110, మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ ఉంటే రూ. 125, ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష రుసుంతో పాటు అదనంగా రూ.60 చెల్లించాలని తెలిపారు. ప్రస్తు తం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నిర్ణీత గడులోనే అపరాధ రుసుం లేకుండా పరీక్షలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

గోడౌన్‌కు ఈవీఎంల తరలింపు

జోగులాంబ గద్వాల : కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను కలెక్టరెట్ ఆవరణలోలో ఉన్న గోడౌను లో భద్రపరచడం జరి గిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం రెండు నియోజవర్గాలకు సంబంధించిన సీయూ, బీయూ, వీవీ ప్యాట్లను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో గౌడౌన్ లో వరుస క్రమం లో భద్ర పరిచి సీల్ వేయడం జరిగిందని, భద్రత కట్టు దిట్టంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్ , చీర్ల శ్రీనివాసులు ,ఆర్ డీ ఓ చంద్రకళ, తహసీల్దార్ నరేందర్ , సీ. సెక్షన్ సూపరిం టెండెంట్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసనూరి మహేష్



పదర(టౌన్) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసనూరి మహేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఆత్మగౌరవం నిలబడిందని అన్నారు. కుటుంబ పాలన విధానాన్ని చరమగీతం పాడి ప్రజల పార్టీగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో పట్టం కట్టడం శుభపరిణామం అని అన్నారు. ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం స్థానిక నాయకుడు ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల మీద పోరాటం చేసిన డాక్టర్ వంశీకృష్ణని అఖండ మెజార్టీతో గెలిపించడం హర్షణీయమని, అందుకు నియోజకవర్గ ప్రజలకు ముఖ్యంగా పదర మండల ప్రజానీకానికి ధన్యవాదాలు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతుందని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తోందని, నల్లమలలో కాంగ్రెస్ పార్టీకి ఇక తిరుగులేదని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పదర మండల అధ్యక్షులు రామ లింగయ్య,పెద్దిరాజు,జీటీ యాదవ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటా : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : కార్యకర్తలను కంటికి రెప్పలా.. గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని మ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గద్వాల నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కృషిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు,గద్వాల ప్రజల ందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ గెలుపు ప్రజల గెలుపు అని అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి కార్యకర్తలందరూ సంయమనం పాటిం చాలని, కాంగ్రెస్ నాయకులు మనల్ని రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తారని అలాంటప్పుడు సమయమనం పాటిం చాలని అన్నారు. మనం శాంతి యుతంగా గెలిచామని, గద్వాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ విజయం గద్వాల ప్రజలందరి విజయమని, ఎలాంటి ఇబ్బందులు లే కుండా మనమంతా కలిసి మెలిసి గద్వాలను అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున కృషి చేశారని వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. అలాగే కార్యకర్తలు అందరిని కాపాడుకునే బాధ్యత నాదని వారందరినీ గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని అన్నారు.

జిల్లా జట్టును రాష్ట్రస్థాయిలో .. నిలిపేందుకు కోచింద్ దోహదపడుతోంది

- జిల్లా ఎస్‌పీసీ కో ఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్
- కోచింగ్ క్యాంపు ప్రారంభం



కందనూలు : జిల్లా జట్టును రాష్ట్రస్థాయిలో నిలిపేందుకు ఈ కోచింగ్ దోహదపడుతుందని జిల్లా ఎస్‌పీసీ కో ఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్ అన్నారు. సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జూనియర్స్ బాల బాలికల ఖో ఖో జట్టు 42వ జూనియర్స్ రాష్ట్రస్థాయి ఆటలపోటీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా బాల బాలికల జట్టుకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కోచింగ్ క్యాంప్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీసీ కో ఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్ , జిల్లా సైన్స్ అధికారి కృష్ణ రెడ్డి, మాజీ ఎస్ జీఎఫ్ కార్యదర్శి వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంఆ ఎస్‌పీసీ కో ఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్ మాట్లా డుతూ కోచింగ్ క్యాంప్‌తో క్రీడాకారులకు మంచి మెలకువలతో పాటు క్రమశిక్షణ, క్రీడాకారుల మధ్య సమ న్వయం వంటి తదితర అంశాలను నేర్చుకొని క్రీడాకారులు జిల్లా జట్టును రాష్ట్రస్థాయిలో విజయ పథంలో నడిపించడానికి దోహదపడుతుందని సూచి ంచారు. అనంతరం జిల్లా సైన్స్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మాట్లా డుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టుకు ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల ఎంపికవుతారని, కాబట్టి మెరుగ్గా రాణించడానికి మంచి మెలకువలు నేర్చుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ క్యాంపులో అందరూ బాగా రాణించి రాష్ట్రస్థాయిలో ఉమ్మడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సీ సేట్టి సార్ నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పశుల వెంకటేష్,

స్థానిక బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధా మేడం, విజయ్, నాగర్ కర్నూల్ జిల్లా మాజీ ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి వెంకటయ్య,నాగర్ క ర్నూల్ జిల్లా షఉటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పురం చంద్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ , రవి, యా దయ్య ,రాఘవులు,క్యాంపు ఇన్చార్జ్ సామారమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.